జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | శనివారం 31 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 108 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

ఐటీ ఉద్యోగులు, ఫ్రెషర్లలో లేఆఫ్స్ కలవరం

ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో ఉద్యోగాల కోతలు విపరీతంగా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం కంటే ఈ ఏడాది పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారడం ఐటీ ఉద్యోగులు, ఫ్రెషర్లను కలవరానికి గురిచేస్తోంది. అంతర్జాతీయ అగ్రశ్రేణి టెక్ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకోవడానికి, సాంకేతిక మార్పులకు అనుగుణంగా మారడానికి పెద్ద ఎత్తున సిబ్బందిని తొలగిస్తున్నాయి.

యూఎస్‌కు చెందిన టెక్ కెరీర్, జాబ్ మార్కెట్ ప్లేస్ కంపెనీ ట్రూఅప్ ప్రకారం ఈ ఏడాది టెక్ కంపెనీలు భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మందిని తొలగించడం ఆందోళన కలిగించే అంశం. అంటే రోజుకు సగటున 654 మందికి ఉద్వాసన పలుకుతున్నాయన్నమాట. గత ఏడాది ఈ సంఖ్య రోజుకు 674గా నమోదైంది. ' కొత్తగా వచ్చే అభ్యర్థులు (ఫ్రెషర్స్): కొత్తగా చదువు పూర్తి చేసి బయటకు వస్తున్న అభ్యర్థులకు కళాశాల నియామకాలు (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్) బాగా తగ్గిపోయాయి. అగ్రశ్రేణి కంపెనీలు కొత్తవారి నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా నెమ్మదించడం చేశాయి. ప్రారంభ స్థాయి ఉద్యోగాల కోసం విపరీతమైన పోటీ నెలకొనడం వల్ల యువతలో నిరాశ పెరుగుతోంది.

రక్తదాన సేవలో భారత రక్తదాన సేవ మిషన్ కృషి అభినందనీయం

తల సేమియా చిన్నారుల కోసం మహా రక్తదాన శిబిరం

స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన యువత.. నిర్వాహకులను అభినందించిన డీఎస్పీ శివరామిరెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు/ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణదాతలుగా నిలిచేందుకు భారత రక్తదాన సేవ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 'రక్తదానం మహాదానం.. రక్తదానం ప్రాణదానం' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద రక్తదాతలు తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శివరామిరెడ్డి, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

సైబరాబాద్ మూవ్స్--2026 మీడియా సమావేశం

పోస్టర్ ఆవిష్కరణ

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన

శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్,జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) సంయుక్తంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్,సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని 2026 నవంబర్ 26 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. సైబరాబాద్ ప్రాంతంలో పట్టణ రవాణా సవాళ్లను పరిష్కరించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.

రాజేంద్రనగర్ ఐసీఏఆర్ఐఐఆర్ఆర్‌లో రైతు దినోత్సవం, పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్

వ్యవసాయ దిగుబడిని పెంపొందించే ఆవిష్కరణాత్మక పరిశోధనలు చేపట్టాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, 2026 అక్టోబర్ 30 పర్యావరణాన్ని, మానవ ఆరోగ్యాన్ని కాపాడుతూనే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా వినూత్న ఆలోచనలు, మెరుగైన సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొత్త వంగడాలను అభివృద్ధి చేయాలని వ్యవసాయ పరిశోధకులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని ఐసీఏఆర్--భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్)లో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. పీఎం-కిసాన్ పథకం 24వ విడత నిధులు విడుదలైన నేపథ్యంలో పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్‌ను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.

గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

శంషాబాద్, కొత్వాల్ గూడ, డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి

బిఆర్ఎస్ పార్టీ తరపున శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్లలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఓట్ ఎన్రోల్మెంట్ క్యాంప్ లు ఏర్పాటు

రాజేంద్రనగర్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్లలో ప్రతి డిగ్రీ పట్టభద్రుడు రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని శంషాబాద్, కొత్వాల్ గూడ, డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్,కొలన్ ప్రదీప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున శంషాబాద్ డివిజన్, కొత్వాల్ గూడ డివిజన్లలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఓట్ ఎన్రోల్మెంట్ క్యాంప్ లు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కు ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ ఓటు మీ హక్కు – ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం అని, తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ డిగ్రీ,నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని, ఓటర్ ఐడి కార్డు,ఆధార్ కార్డు,డిగ్రీ / గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,మొబైల్ నంబర్, సంబంధిత డాక్యుమెంట్లతో వచ్చి ఏర్పాటు చేస్తే క్యాంపుల వద్ద ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ, శంషాబాద్ డివిజన్ల నాయకులు బుచ్చిరెడ్డి, చిల్కమర్రి పరంధాములు, చిన్నగండు రాజేందర్, భైరమోని మల్లేష్, మురళి గౌడ్, దర్శన్ గౌడ్, విజయ్ గౌడ్, శివ గౌడ్, ప్రవీణ్ గౌడ్, దీపక్ గౌడ్,చంద్రశేఖర్, కనకటి శివ, సుశాంత్, శ్యామ్, వర్షిత్, రోహిత్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన కెరీర్ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్‌లో ఉద్యోగుల సంఖ్య మూడేళ్లలో దాదాపు 150 శాతం పెరగడంతో ఆర్ఎస్ఎం యూఎస్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నగరంలోని ఫీనిక్స్ ఈక్వినాక్స్‌లో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు సంస్థ ఇండియా హెడ్ అశోక్ కుమార్ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రతిభావంతులైన నిపుణులతో గ్లోబల్ ప్రాజెక్టులకు మరింత బలోపేతం కల్పించడంతో పాటు, ఉద్యోగులకు మెరుగైన కెరీర్ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కన్సల్టింగ్, ట్యాక్స్, అష్యూరెన్స్, టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇన్నోవేషన్, బిజినెస్ ఆపరేషన్స్ విభాగాలకు ఈ కార్యాలయం సేవలు అందించనుందని తెలిపారు. ఐజీబీసీ సర్టిఫికేషన్ పొందిన ఈ కార్యాలయంలో ఆధునిక సాంకేతికత, స్మార్ట్ మీటింగ్, లెర్నింగ్ స్పేస్‌లు, వెల్‌నెస్ సదుపాయాలు ఏర్పాటు చేశసినట్లు తెలిపారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి

నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

నార్సింగి సర్కిల్-45 లో వన్ డే - వన్ వార్డ్ కార్యక్రమం

కోకాపేట్ శాంతి నగర్‌లో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి సర్కిల్-45 పరిధిలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన వన్ డే - వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి కోకాపేట్ శాంతి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 150 నుండి 200 కుటుంబాలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలు,డ్రైనేజీ పైపులైన్లలో తరచుగా ఏర్పడుతున్న మురుగునీటి జామ్ సమస్యలు,తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని,వీధి దీపాల సమస్యలు,నిర్మాణ పనుల వద్ద దుమ్ము, ధూళి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు,పాఠశాలలో అండర్‌గ్రౌండ్ సంప్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు తెలియజేసిన సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్ బాబు, డిఈ. అన్వేష్ రెడ్డి,ఎఈఈ. సంతోష్, వార్డు ఆఫీసర్ ప్రభాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ అరుణ్,శానిటేషన్ రిసోర్స్ పర్సన్ లచ్చిరామ్,బిల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం

తాండూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి :- పెద్దేముల్ మండలం ఊరెంటి తాండా కు చెందిన పవార్ మహేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న కంజర్ల విజయ లక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు రాథోడ్ గోపాల్, స్థానిక వార్డు సభ్యుడు ,చవాన్ రవికుమార్ చేతుల మీదుగా మృతుడి అంత్యక్రియల కోసం కంజర్ల విజయ లక్ష్మి ఫౌండేషన్ ద్వారా రూ 3 వేల రూపాయలను అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఏమాత్రం అధైర్యపడొద్దని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అండగా ఉంటుంది అని చెప్పారు. వారితో పాటు తాండ నాయకులు ధన్ సింగ్, డాకు నాయక్, రతన్,నర్సింగ్ నాయక్ ,గోపాల్, మోహన్ తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ ముఖ్యనాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం.!

సామ రామ్మోహన్‌రెడ్డి గెలుపుకు కంకణబద్ధులై పనిచేయాలి...

పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి...

ఎమ్మెల్సీ ఎన్నికలో ఇబ్రహీంపట్నం అగ్రస్థానంలో ఉండాలి...

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 30 ప్రజాజ్యోతి:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ఆయన 'ఏ ' బ్లాక్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు గడువు సమీపిస్తున్నందున... ఇప్పటి వరకు జరిగిన ఎన్‌రోల్‌మెంట్స్ గురించి నాయకులతో ఆరా తీశారు. నియోజకవర్గంలో నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించిన ఎమ్మెల్యే... ఓటర్ల నమోదు ప్రాధాన్యత, అర్హతలు, నమోదు విధానంపై చర్చించారు. మరో వారం మాత్రమే గడువు ఉన్నందున అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా ఎన్రోల్మెంట్ చేయించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజార్టీ సాధించడంలోనూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. సామ రామ్మోహన్‌రెడ్డి గెలుపునకు... గ్రామాలు, పట్టణాల వారీగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ కృష్ణచైతన్య రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు రావణమోని లింగం, వివిధ గ్రామాల సర్పంచులు సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్, అతిథి సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

పరిగి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, అతిథి ఉపాధ్యాయులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వివిధ సమస్యలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ ఆవేదనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. వాటిలో హెల్త్ కార్డుల మంజూరు, కారుణ్య నియామకాలు చేపట్టడం, సీపీఎస్ ఉద్యోగులకు మరణానంతర గ్రాట్యుటీ చెల్లింపు, మోడల్ స్కూల్స్‌ను విద్యాశాఖలో విలీనం చేయడం, టీజీటీలకు నోషనల్ ప్రయోజనాలు కల్పించడం, డీఏ బకాయిల చెల్లింపు, పీఆర్సీ వర్తింపజేయడం వంటి సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నిరసనకారులు పేర్కొన్నారు.

అంతారం సమీపంలో సరికొత్త హంగులతో రాయల్ మినీ ఫంక్షన్ హాల్!

వివాహాది శుభకార్యాలకు అన్ని సదుపాయాలు

డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేక రాయితీ

ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యాధునిక సాంకేతికతతో రూపకల్పన

తాండూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ సమీపంలో సరికొత్త హంగులతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న రాయల్ మినీ ఫంక్షన్ హాల్ వివాహాది శుభకార్యాలకు వేదికగా అందుబాటులోకి వచ్చింది. తాండూరు పట్టణాలకు వెళ్లి అధిక ఖర్చులతో ఫంక్షన్లు నిర్వహించాల్సిన అవసరం లేకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ ఫంక్షన్ హాల్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం, సువిశాలమైన ప్రాంగణం, ఆధునిక సదుపాయాలతో రూపొందించిన ఈ ఫంక్షన్ హాల్‌లో వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజు వేడుకలు, శుభకార్యాలు, ఇతర కుటుంబ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమాలకు హాజరయ్యే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు అవసరమైన భోజనాల తయారీతో పాటు క్యాటరింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని తెలిపారు. ఒకే చోట వేడుకల నిర్వహణకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో నిర్వాహకులకు సమయం, శ్రమ ఆదా అవుతుందని భావిస్తున్నారు. డ్వాక్రా మహిళలకు ప్రత్యేక రాయితీ మహిళా సంఘాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేక రాయితీ కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. మహిళా సంఘాల సమావేశాలు, ప్రత్యేక కార్యక్రమాలు, ఇతర శుభకార్యాలను నిర్వహించుకునేందుకు ఈ రాయితీ ఎంతగానో ఉపయోగపడనుందని నిర్వాహకులు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతంలో ఆధునిక సదుపాయాలతో కూడిన ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యంగా మారనుంది. తక్కువ దూరంలోనే అందమైన వాతావరణంలో తమ కుటుంబ వేడుకలను ఆత్మీయుల మధ్య ఆనందంగా జరుపుకునే అవకాశం కలగనుంది. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా రాయల్ మినీ ఫంక్షన్ హాల్ సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పరిగి విద్యార్థి ప్రతిభ

ఎస్జీఎఫ్ అండర్-17 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టు తరఫున అస్లాం ప్రాతినిధ్యం

పరిగి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్-17 క్రికెట్ టోర్నమెంట్‌లో పరిగి మోడల్ స్కూల్ విద్యార్థి ఎండీ అస్లాం ప్రతిభ కనబరిచాడు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ క్రికెట్ పోటీల్లో తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా పరిగి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు అస్లాంను అభినందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి సాధన చేసి జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రక్తదాన సేవలో భారత రక్తదాన సేవ మిషన్ కృషి అభినందనీయం

తల సేమియా చిన్నారుల కోసం మహా రక్తదాన శిబిరం

స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన యువత.. నిర్వాహకులను అభినందించిన డీఎస్పీ శివరామిరెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు/ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణదాతలుగా నిలిచేందుకు భారత రక్తదాన సేవ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 'రక్తదానం మహాదానం.. రక్తదానం ప్రాణదానం' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద రక్తదాతలు తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శివరామిరెడ్డి, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో అత్యవసర సమయాల్లో రక్తం లభించక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు క్రమం తప్పకుండా రక్తం అవసరమవుతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత రక్తదాన సేవ మిషన్ అసోసియేషన్ ముందుకొచ్చి విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారురక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం లభిస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడైన యువకుడు రక్తదానంపై అవగాహన పెంచుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తలసేమియా చిన్నారుల కోసం నిర్వహించిన ఈ మహా రక్తదాన శిబిరం ఎంతోమంది జీవితాల్లో ఆశలు నింపుతుందని పేర్కొన్నారు. రక్తదాన కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేస్తున్న భారత రక్తదాన సేవ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నవీన్‌తో పాటు నిర్వాహకులను, రక్తదాతలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. భారత రక్తదాన సేవ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన

ఈ శిబిరంలో నిర్వాహకులు ధార నరసింహ, మీసాల నవీన్, మహేష్, రిషి, అరుణ్‌తో పాటు పలువురు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసి తలసేమియా చిన్నారులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్

ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించిన పదిమందిని కోట్లు హాజరు పరిచిన ట్రాఫిక్ పోలీసులు

10 కేసులు పరిష్కారం, రూ.22,700 జరిమానా

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

రాజేంద్రనగర్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. పది మందిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరు పరిచిన ట్రాఫిక్ పోలీసులు. శుక్రవారం 10 కేసులను పరిష్కరించి రూ.22,700 జరిమానా విధించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ 10వ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి వేణు గోపాల్ రెడ్డి ముందు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని హాజరుపరచగా, కోర్టు వారికి జైలు శిక్ష మరియు జరిమానా విధించింది.

శిక్ష పడిన వారి వివరాలు:

అబ్దుల్ ఫయాజ్ కు – 02 రోజుల సాధారణ కారాగార శిక్ష మరియు రూ.3,000 జరిమానా కే. ఆంజనేయులు కు – 01 రోజు సాధారణ కారాగార శిక్ష మరియు రూ.3,200 జరిమానా విధించారు. మిగతా 5 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కింద రూ.12,000 జరిమానా విధించారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 3 కేసులలో రూ.4,500 జరిమానా విధించారు. శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

రహదారి భద్రతను నిర్ధారించడానికి మరియు ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని, పౌరులందరూ జరిమానాలను నివారించడానికి మరియు వారి భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.ప్రమోద్ కుమార్ కోరారు.

లీగల్ సెల్ కమిటీల ఏర్పాటు.. ఎమ్మెల్సీ ఎన్నికే లక్ష్యం!

లీగల్ విభాగాన్ని బలోపేతం చేయాలి

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి

చేవెళ్ల, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ లీగల్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు చేవెళ్ల నియోజకవర్గంలో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ విభాగాలకు సంబంధించిన కమిటీలను శుక్రవారం టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. యాదిరెడ్డి సమక్షంలో ప్రకటించారు. నాయకుల సమావేశంలో నూతన బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా బురాన్ సతీష్, చేవెళ్ల నియోజకవర్గ చైర్మన్‌గా మహేందర్, కన్వీనర్‌గా జనార్ధన్ నియమితులయ్యారు. మండలాల వారీగా చేవెళ్ల అధ్యక్షుడిగా బి. ఆనంద్, శంకర్‌పల్లి అధ్యక్షుడిగా ఎండీ. తాజుద్దీన్, షాబాద్ అధ్యక్షుడిగా బి. మల్లేష్‌గౌడ్, మొయినాబాద్ అధ్యక్షుడిగా టి. మహేష్‌గౌడ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులు లీగల్ సెల్ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై దృష్టి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని యాదిరెడ్డి కోరారు. నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు కోసం తన కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 2023 నాటికి డిగ్రీ

పూర్తి చేసిన అర్హులంతా ఓటరుగా నమోదు కావాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్ కమిటీ నియామకం

ఉప్పల్,అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి): వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలను పారదర్శకంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడానికి ప్రత్యేక ఎలక్షన్ కమిటీని నియమిస్తున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం సాయి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఎలక్షన్ కమిటీకి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి బాధ్యతలను కాలనీ అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ అప్పగించారు.

"ఎలక్షన్ కమిటీ ముఖ్య బాధ్యతలు ఽ నిబంధనలు"

ఇంటింటి సర్వే:ఎలక్షన్ కమిటీ సభ్యులు కాలనీలోని ప్రతి ఇంటి యజమాని (ఓనర్) వివరాలను సేకరించి, అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహిస్తారు.

"పోటీకి అనర్హత"ఎలక్షన్ కమిటీలో నియమితులైన ఏ సభ్యుడూ కూడా రాబోయే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏ పదవికి పోటీ చేయడానికి అర్హులు కారు.

'బాధ్యత కాలపరిమితి' ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి సర్వే నిర్వహణ, ఓటర్ల జాబితా రూపకల్పన, పోలింగ్ నిర్వహణ ఫలితాలు (రిజల్ట్స్) వెల్లడించే వరకు ఈ కమిటీయే పూర్తి బాధ్యత వహిస్తుంది.

'నూతన అధ్యక్షుడి ఎన్నిక వరకు:' ఎన్నికల ఫలితాలు వెలువడి, నూతన అధ్యక్షుడు కమిటీ ఎన్నుకోబడే వరకు ప్రస్తుత అధ్యక్షుడిగా గడ్డం సాయి కిరణ్ కొనసాగుతారు.

'ఎన్నికల విధివిధానాల సమగ్ర ప్రకటన' రాబోయే ఎన్నికలను ఏ విధంగా, ఏ పద్ధతిలో నిర్వహిస్తారు, పోలింగ్ రోజు పాటించాల్సిన నియమాలు, నామినేషన్ల ప్రక్రియ మొదలైన పూర్తి విధివిధానాలు ఎన్నికల షెడ్యూల్‌ను ఎలక్షన్ కమిటీ త్వరలోనే కాలనీ ప్రజలకు వివరంగా ప్రకటిస్తుంది.

ఎలక్షన్ కమిటీ సభ్యుల జాబితా

పి . బుచ్చిరెడ్డి
బిల్లకంటి యాదయ్య
లక్ష్మణ్ ప్రసాద్ శర్మ
సోమశేఖర్ గౌడ్
నాగుల కనకయ్య
బాణాల నారాయణ
దూకిడి నాగేశ్వర్ రావు
పెంటం రమేష్
గోడిశాల నరేష్ గౌడ్
ఆవుల సుధాకర్
కానుకంటి రాము గౌడ్
శంకర్ చారి
తోట శ్రీనివాస్
సుధగాని మల్లేష్ గౌడ్
మద్దికుంట శ్రీనివాసులు
రంగనాథ్
ప్రసాద్
పూజారి శశి
దివిటి శ్రీకాంత్
గుడుగుంట్ల మల్లేష్

కాలనీ ప్రజలందరూ ఈ ఎలక్షన్ కమిటీకి సహకరించి, సర్వేలో పాల్గొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాల్సిందిగా

గడ్డం సాయి కిరణ్
అధ్యక్షులు, వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్. కోరడమైనది

తెలంగాణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పత్తేపురం ప్రవీణ్ నియామకం

ఎల్బీనగర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పత్తేపురం ప్రవీణ్ నియమించడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు

నీళ్లు వృథా చేస్తే.. నల్లా కట్!

నీటి వృథాపై జరిమానాలు.. కనెక్షన్ల తొలగింపు

కాలనీల్లో పర్యటించిన కమిషనర్ యాదగిరి

చేవెళ్ల, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి,): వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చేవెళ్ల మున్సిపాలిటీ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలు ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి సూచించారు. నీటిని వృథా చేస్తే జరిమానాలు విధించడంతో పాటు నల్లా కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించి తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించారు. అవసరం లేనప్పుడు నల్లాలు మూసివేయాలని, రోడ్లపై నీటిని పారబోయరాదని, వాహనాల శుభ్రతకు తాగునీటిని వృథా చేయవద్దని సూచించారు. కాలనీల్లో పారిశుధ్య పనులు ప్రతిరోజూ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి పొదుపులో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ పర్యటనలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రమోద్‌రెడ్డి, రాఘవేందర్, జవాన్ మల్లేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ రోడ్లకు అనువైన టైర్లు విడుదల చేసిన మిచెలిన్

హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) : ప్రముఖ టైర్ తయారీ సంస్థ మిచెలిన్ భారతదేశంలో అత్యంత ఇంధన సామర్థ్యం కలిగిన ఆల్ పొజిషన్ ట్రక్, బస్ టైర్ 'ఎక్స్ మల్టీ ఎనర్జీ జీ2'ను విడుదల చేసినట్లు మిచెలిన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శాంతను దేశ్‌పాండే శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ రహదారి పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రముఖ పోటీదారుల టైర్లతో పోలిస్తే 6 నుంచి 13 శాతం వరకు ఇంధన ఆదా, 25 శాతం అధిక మైలేజ్, 11 శాతం మెరుగైన పటిష్టతను అందిస్తుందని వెల్లడించారు. ఈ టైర్లలో 30 శాతం వరకు పునర్వినియోగ పదార్థాలను వినియోగించినట్లు తెలిపారు. ఫ్లీట్ యజమానుల నిర్వహణ ఖర్చులు తగ్గించి, ఉత్పాదకత, లాభదాయకత పెంచడమే ఈ టైర్ లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా మిచెలిన్ టైర్స్ అండ్ సర్వీస్ స్టోర్లు, సుమారు 300 అధీకృత డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్మిక విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా బొంత శ్రీకాంత్ నియామకం

ఎల్బీనగర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుల సూచనల మేరకు బొంత శ్రీకాంత్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కార్మిక విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా నియమించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థవంతమైన సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు అందె శ్రీనివాస్ తెలిపారు. కార్మికుల సంక్షేమం, పార్టీ బలోపేతానికి శ్రీకాంత్ అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ ఇంచార్జ్ పాలకుర్తి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

లంగర్ హౌస్ హిందూ స్మశాన వాటిక ప్రధాన ద్వారం దారిలో ఉన్న డంపింగ్ యార్డ్

బాపుగాట్ ప్రహరీ గోడకు చెత్త స్మశాన వాటిక కి వచ్చే శవాల కూడా చెత్త దాటుకుంటూ వెళ్లవలసిన దుస్థితి ,దుర్వాసన మహాత్మా గాంధీ స్వచ్ఛభారత్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు వివరించడం జరిగింది గతంలో ఇచ్చిన ఫిర్యాదు పై నేడు క్షేత్రస్థాయి పరిశీలనకు ఐవవ విశ్వనాథ్ గారు ఏఈ ఫరీద్ గారు కి సమస్య వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దొమ్మేటి శ్రీకాంత్, గంపల సతీష్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి ఉప్పరి పాండు కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు పూర్ణచంద్రరావు, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, నరేందర్, సాయిరాజ్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల సాకారం

సోలిపేటలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

షాబాద్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలం సోలిపేట గ్రామానికి చెందిన ప్రసన్న దయాకర్‌కు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సంక్షేమం, సొంతింటి కల సాకారం దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, నాయకులు రవీందర్, యాదయ్య, సుభాష్ రెడ్డి, రఫీక్, కిషోర్, సూర్య, గౌరీ, దయాకర్, మాణిక్యం, రాఘవరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన తాటి చెట్టు తొలగింపు

ముందస్తు చర్యలతో ప్రజలకు ప్రమాదం తప్పించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

బోయినపల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):ఓల్డ్ బోయినపల్లి మల్లికార్జున కాలనీలోని ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా ప్రజలకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారిన తాటి చెట్టును తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి తొలగింపజేశారు.తాటి చెట్టు వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో స్పందించిన ఆయన, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టారు. అధికారుల సహకారంతో చెట్టును తొలగించడంతో స్థానికులు, వాహనదారులకు ప్రమాదం తప్పింది.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తలకొండపల్లి,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కీ.శే.చిరువెల్లి జగన్నాథరావు సతీమణి చిరువెల్లి సునందనమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ శుక్రవారం వెంకటాపూర్ గ్రామానికి చేరుకున్నారు.సునందనమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,సర్పంచులు పుష్పమ్మ అంజన్ రెడ్డి,గుల్ల సుధాకర్,వెల్జాల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ముజుబుర్ రెహమాన్,నాయకులు వానణాసి వెంకటేష్,నర్సింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్,అజీజ్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లీ మోర్స్ కిచెన్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి): డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ పద్మశాలి టౌన్ షిప్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నాణ్యమైన, రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని వినియోగదారులకు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి 26వ వార్షికోత్సవ వేడుకలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ -- అన్నదాన కార్యక్రమం ప్రారంభం

బోయిన్ పల్లి, అక్టోబర్ 30.(ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్పల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం 26వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గంగపుత్ర భవన్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఎస్. శంకర్, కార్యదర్శి పి. శ్రీనివాస్, మాజీ కార్యదర్శులు శివకుమార్, పెంటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ, శివకుమార్, బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఏడుకొండలు, శ్యాంసుందర్, బుర్రి యాదగిరి, ఎల్లేష్, రాజు, సంతోష్, వెంకటేష్, ప్రేమ్ కుమార్, శివ, శ్రీనివాస్, దానయ్య, నర్సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బేక్ హౌస్ ను ప్రారంబించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కూకట్ పల్లి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):- కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని జెఎన్ టి యు మెట్రో స్టేషన్ వద్ద శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాస్టి బేక్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. తన మేనకోడలు ఏర్పాటు చేసిన నూతన వ్యాపార సంస్థను ప్రారంబించి ఆయన నిర్వాహకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సాధించి, వినియోగదారుల ఆదరణతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.నూతన వ్యాపార సంస్థల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, 'ఎ 'బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవ్ రావు, కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మేకల మైఖేల్, కూకట్పల్లి డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, పనింద్ర కుమార్, ఉమ్మడి కేపీహెచ్బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి

ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్,పి,హెచ్,ఎస్) కు (5) అదనపు తరగతి గదులు మంజూరు

ఉప్పల్,అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి): ఉప్పల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పల్) అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో మరో ముందడుగు పడింది. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు 5 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.67.75 లక్షల అంచనా వ్యయంతో నిధులు మంజూరయ్యాయి. నాబార్డ్ రైడఫ్ (శశఎ×××) పథకం కింద పాఠశాల కోడ్ 36210990201కు ఈ నిధులు కేటాయించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిధుల మంజూరుకు సహకరించిన ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్యార్థులకు మెరుగైన బోధనా వాతావరణం అందుబాటులోకి వస్తుందని, పాఠశాల మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.ఉప్పల్ నియోజక వర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.

రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స

హైదరాబాద్, అక్టోబరు 30 (ప్రజా జ్యోతి) : రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స ఫలితాలు సాధించవచ్చని కేర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్‌లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రొమ్ములో గడ్డలు, ఆకారం, చర్మం, చనుమొనల్లో అసాధారణ మార్పులు కనిపిస్తే నొప్పి లేకపోయినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. యువతుల్లోనూ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, కుటుంబ చరిత్ర లేకున్నా వ్యాధి సోకవచ్చని పేర్కొన్నారు. ఆధునిక చికిత్సలు, రేడియేషన్ థెరపీపై అపోహలు వీడి సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌ను జయించిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.వేణుగోపాల్, రాము దాములూరి, కంద్ర ప్రశాంత్‌రెడ్డి, ప్రవీణ్ అడుసుమిల్లి, అజయ్ చాణక్య వల్లభనేని, రాహుల్‌రెడ్డి లేవాక, సాయి మాధురి చెన్నారెడ్డి, సునీల్‌కుమార్ మలిపెద్ద, ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.ప్రమోద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించాలి,

చిలుక నగర్ బిజెపి సీనియర్ నాయకులు సంఘి స్వామి యాదవ్

ఉప్పల్, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):జవహర్ నగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించాలని యార్డును మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్రలో భాగంగా నాలుగవ రోజు పాదయాత్రలో చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ శాశ్వతంగా ఎత్తివేయాలని, ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ చేపడుతున్న ఈటల రాజేందర్ తో కలిసి అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్న చిలుక నగర్ బిజెపి నాయకులు సంఘీ సంగి స్వామి యాదవ్ పాల్గొన్నారు.

డాక్టర్ హోమీ జహంగీర్ హోమీ భాభా జయంతి,

పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి): భారత అణు విజ్ఞాన శాస్త్ర పితామహుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ హోమీ జెహంగీర్ భాభా జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అణు విజ్ఞాన రంగంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో హోమీ జె. భాభా చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. భారతదేశ అణు పరిశోధనలకు పునాది వేసి, దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు హోమీ జె. భాభా అని కొనియాడారు. ఆయన ఆశయాలనుస్ఫూర్తిగా తీసుకొని యువత శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్ ఐసీఏఆర్ఐఐఆర్ఆర్‌లో రైతు దినోత్సవం, పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్

వ్యవసాయ దిగుబడిని పెంపొందించే ఆవిష్కరణాత్మక పరిశోధనలు చేపట్టాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, 2026 అక్టోబర్ 30 పర్యావరణాన్ని, మానవ ఆరోగ్యాన్ని కాపాడుతూనే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా వినూత్న ఆలోచనలు, మెరుగైన సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొత్త వంగడాలను అభివృద్ధి చేయాలని వ్యవసాయ పరిశోధకులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని ఐసీఏఆర్--భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్)లో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. పీఎం-కిసాన్ పథకం 24వ విడత నిధులు విడుదలైన నేపథ్యంలో పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్‌ను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. ప్రధానమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్--2047 సాధనలో రైతులు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణలో కీలకమైన సంస్థ అయిన ఐసీఏఆర్... వ్యవసాయ పరిశోధనా రంగంలో విశేష సేవలందిస్తోందని కొనియాడారు. రైతులు మరింత సమర్థంగా పంటలు సాగు చేసేందుకు, పంట నష్టాలను తగ్గించుకునేందుకు ఐసీఏఆర్ లాంటి పరిశోధన సంస్థలు కొత్త వంగడాలను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఒత్తిడి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను, ఆవిష్కరణలను నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు ఆర్థిక సాయాన్ని అందించడంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం--కిసాన్) పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు, పరిశోధకుల సలహాలను, సూచనలను పాటించాలని రైతులకు మంత్రి సూచించారు. ఉత్పాదకతను, దిగుబడులను పెంచుకోవడానికి శాస్త్రీయ మార్గదర్శకాలు, మెరుగైన సాగు పద్ధతులను అనుసరించాలని స్పష్టం చేశారు. ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు. వ్యవసాయ దిగుబడిని, పంట ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని పెంచడంలో రైతుకు తోడ్పడేలా సంస్థ చేపడుతున్న పరిశోధన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలతో రైతులు ముచ్చటించారు. ఇందులో భాగంగా ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు కొత్తగా అభివృద్ధి చేసిన వరి వంగడాలతో పాటు పలు నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. క్రిమిసంహారక మందుల సరైన వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలిచ్చారు. ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (పీఈఎస్) ఎన్జీవో ప్రతినిధి శ్రీమతి జయశ్రీ, ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్, ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ సంస్థకు చెందిన ఇతర ప్రతినిధులు, సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సైబరాబాద్ మూవ్స్--2026 మీడియా సమావేశం పోస్టర్ ఆవిష్కరణ

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన

శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్,జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) సంయుక్తంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని 2026 నవంబర్ 26 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. సైబరాబాద్ ప్రాంతంలో పట్టణ రవాణా సవాళ్లను పరిష్కరించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు,సిఎంసి అధికారులు,పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాల అధికారులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు,పౌర సమాజ ప్రతినిధులు, పారిశ్రామిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్లు, నాలెడ్జ్ సెషన్లు,పరస్పర చర్చలు, మొబిలిటీ ఇన్నోవేషన్ ఛాలెంజ్ నిర్వహించనున్నారు. ప్రభుత్వ విభాగాలు, పౌరులు, కార్పొరేట్ సంస్థలు,విద్యార్థులు,పట్టణ ప్రణాళిక నిపుణులు,రవాణా రంగ నిపుణులు ఒకే వేదికపైకి వచ్చి పట్టణ రవాణా సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను చర్చించేందుకు ఈ కార్యక్రమం అవకాశం కల్పించనుంది. సమిష్టి కార్యాచరణకు దిశానిర్దేశం చేసే సైబరాబాద్ మూవ్స్ డిక్లరేషన్ కూడా ఈ కార్యక్రమంలో ప్రతిపాదించబడింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సురక్షిత జంక్షన్లు, పాదచారులకు అనుకూలమైన రహదారులు, ప్రజా రవాణా అనుసంధానం, కార్పొరేట్ ఉద్యోగుల రాకపోకల విధానాలు, సుస్థిర పట్టణ రవాణా అంశాలపై దృష్టి సారించనున్నారు. సిఎంసి ఆధ్వర్యంలో ప్రస్తుతం ఆరు ప్రధాన జంక్షన్ల అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ట్రాఫిక్ పోలీస్ విభాగం, నిపుణుల సహకారంతో మొత్తం 74 కీలక జంక్షన్లను అభివృద్ధి చేసే విస్తృత ప్రణాళికలో భాగంగా చర్యలు చేపడుతున్నారు. రహదారి భద్రత, సురక్షిత వీధుల రూపకల్పనపై సిఎంసి ఇంజినీర్లు,ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సిఎంసి వాక్-ఫ్రీ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం,కార్పొరేట్ కమ్యూట్ కార్యక్రమాలు,విద్యార్థుల మొబిలిటీ కార్యక్రమాలు, కాంట్రా ఫ్లో బస్ లేన్లు,వన్-వే ట్రాఫిక్ సాధ్యాసాధ్యాల అధ్యయనాలను కూడా ఈ వేదికపై ప్రదర్శించనున్నారు. ఎగ్జిబిషన్లు, భారీ మ్యాపులు, డేటా విజువలైజేషన్లు, నాలెడ్జ్ సెషన్ల ద్వారా సైబరాబాద్‌లో ప్రస్తుత రవాణా పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్తు అవసరాలపై అవగాహన కల్పించడంతో పాటు,సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే,పాదచారులకు అనుకూలమైన సుస్థిర సైబరాబాద్ నిర్మాణానికి సమిష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనున్నారు.

గృహ కొనుగోలుదారులు పెట్టుబడి దారులకు నరెడ్కో తెలంగాణ 16వ ప్రాపర్టీ షో

హైటెక్స్ లో నేడు ప్రారంభమైన మూడు రోజుల ప్రదర్శన

శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): హైదరాబాద్: 500కు పైగా ప్రాజెక్టులు,ఆర్థిక సంస్థలు, అనుబంధ రంగాల ప్రతినిధుల భాగస్వామ్యంతో నరెడ్కో తెలంగాణ 16వ ప్రాపర్టీ షో నేడు హైదరాబాద్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, నరెడ్కో తెలంగాణ ప్రతినిధులు, ఇతర ప్రముఖుల సమక్షంలో ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో, అక్టోబర్ 30, 31,నవంబర్ 1, 2026 తేదీలలో మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో సందర్శకుల కోసం అందుబాటులో ఉంటుంది. ప్రారంభ రోజున ప్రముఖ డెవలపర్లు, ఆర్థిక సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని నివాస, వాణిజ్య, ప్లాట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులను సందర్శకులు పరిశీలించారు. వివిధ అవసరాలు, పెట్టుబడి సామర్థ్యాలకు అనుగుణంగా అపార్ట్మెంట్లు, విల్లాలు, ప్లాటెడ్ డెవలప్మెంట్లు, వాణిజ్య ఆస్తులను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న ఆర్థిక సంస్థలు గృహ రుణాలు, ఇతర ఆర్థిక సదుపాయాలపై సమాచారం అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ డెవలపర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన 16వ నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో, కొనుగోలుదారులకు వివిధ విభాగాల్లో,బడ్జెట్లలో ఉన్న ప్రాజెక్టులను అన్వేషించే అవకాశాన్ని కల్పిస్తోంది. అంతేకాకుండా,వినియోగదారులు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలను నేరుగా సంప్రదించేందుకు ఇది వేదికగా నిలుస్తోంది. దీనివల్ల సందర్శకులు తమకు నచ్చిన ఆస్తులఎంపిక చేసుకోవటంతో పాటుగా ఆర్థిక ప్రణాళికలను మరింత మెరుగ్గా అంచనా వేసుకునేందుకు సహాయపడుతుంది. ఈ సందర్భంగా నరెడ్కో తెలంగాణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కొప్పుల మాట్లాడుతూ,..గత కొన్నేళ్లుగా,నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో రియల్ ఎస్టేట్ రంగంలో ఒక కీలక వేదికగా నిలిచింది. ఇది పరిశ్రమ వర్గాలను, వినియోగదారులను ఒకచోట చేర్చి అభివృద్ధి, అవకాశాల కోసం ఉమ్మడిగా కృషి చేసేలా ప్రోత్సహిస్తోంది. ప్రారంభ రోజున లభించిన విశేష స్పందన ఇటువంటి వేదికల ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ ప్రదర్శన విజయవంతమై,ఎగ్జిబిటర్లకు, గృహ కొనుగోలుదారులకు, పెట్టుబడిదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మేము ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు. నరెడ్కో తెలంగాణ సెక్రటరీ జనరల్ ఆర్. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..సందర్శకులు తమ మొదటి ఇంటి కోసం చూస్తున్నా, పెట్టుబడి అవకాశాలను అంచనా వేస్తున్నా, లేదా వాణిజ్య రియల్ ఎస్టేట్ను పరిశీలిస్తున్నా,ఈ ప్రాపర్టీ షో ప్రతి అవసరానికి, బడ్జెట్కు తగినట్లుగా ఏదో ఒకదాన్ని అందిస్తుంది. ఒకే చోట విస్తృత శ్రేణి ప్రాజెక్టులు, ఫైనాన్సింగ్ ఎంపికలు అందుబాటులో ఉండటంతో హాజరైనవారు వివిధ అవకాశాలను పోల్చి చూసుకొని, సరైన సమాచారంతో నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుంది " అని అన్నారు.

కృష్ణానగర్ కట్ట మైసమ్మ బస్తీలో నీటి సమస్యకు త్వరలో పరిష్కారం

కొత్త బోరు మోటారు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, డిప్యూటీ సీఈవో మాధవి భార్గవ్

బోయిన్ పల్లి, అక్టోబర్ 30.(ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ వార్డు నంబర్ 2 పరిధిలోని కృష్ణానగర్ కట్ట మైసమ్మ బస్తీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, డిప్యూటీ సీఈవో మాధవి భార్గవ్, వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారి శ్రవణ్ స్థానికులతో కలిసి సమస్యను పరిశీలించారు. బస్తీలోని ఉప్పలమ్మ దేవాలయం వద్ద గత ఆరు నెలలుగా బోరు మోటారు పనిచేయకపోవడంతో బ్లాక్ నంబర్ 1, 2, 3 పరిధిలోని ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన భానుక నర్మద మల్లికార్జున్, డిప్యూటీ సీఈవో మాధవి భార్గవ్ నూతన బోరు మోటారు ఏర్పాటు చేసి బస్తీ ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మాదారపు అశోక్ కుమార్, బీజేపీ బూత్ అధ్యక్షుడు జి. బాబు, స్థానిక మహిళలు సరళ, రేణుక, రాములమ్మ, ముత్యాలమ్మ, దేవి, సోనీ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందడుగు.. నాగరకుంటలో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం.. రూ.5 లక్షలతో ఐమాక్స్ లైట్ల ఏర్పాటు

సర్పంచ్ పాలమాకుల మల్లయ్య

షాబాద్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) షాబాద్ మండలంలోని నాగరకుంట గ్రామంలో గ్రామాభివృద్ధిలో భాగంగా రూ.30 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ప్రారంభించారు. అదేవిధంగా రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను సైతం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య మాట్లాడుతూ ఉప సర్పంచ్ శేరి గూడెం బుగ్గ రాములు, గ్రామ కార్యదర్శి రబియా సుల్తానా ఆధ్వర్యంలో గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జి. అశోక్, ఏ. మహేష్, మాసయ్య, నర్సింలు, వెంకటయ్య, రాజు, పి. లక్ష్మయ్య, మహేందర్ గౌడ్, రవి, . శ్రీకాంత్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాలల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్

చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): మాల సామాజిక వర్గ హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గమని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం వల్ల మాలలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే మాల సామాజిక వర్గం మరింత వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితమై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు కమిటీలు రద్దు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల, పట్టణ, గ్రామస్థాయి కమిటీలను రద్దు చేసినట్లు మహేష్ తెలిపారు. అక్టోబర్ 30 నుంచి సభ్యత్వ నమోదు చేపట్టి, కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మాల సామాజిక వర్గీయులంతా సహకరించాలని కోరారు. గతంలో సంఘం కోసం పనిచేసిన సీనియర్ నాయకులు కొత్తగా బాధ్యతలు చేపట్టే యువతకు అండగా నిలవాలని, వారి అనుభవంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మోడీ సర్కారు ఓట్ల చోరీత అధికారంలో కొనసాగుతుంది

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి/కడ్తాల్,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): కేంద్రంలోని మోడీ సర్కారు ఓట్ల,సీట్ల చోరీ ద్వారా దేశంలో అధికారం,ఆధిపత్యం కొనసాగిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు.ఓట్ల చోరీ విషయం వెలుగు చూడడంతో ఎస్ఐఆర్ ద్వారా దేశంలో బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్ తో కలిసి కుట్రలు సాగిస్తుందని ఆయన మండిపడ్డారు.నవంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను కోరుతూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ నిరసన సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బస్సులో శుక్రవారం ఢిల్లీకి బయలుదేరారు.కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ్మ,విజయ్ కుమార్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.

రాజ్యాంగ,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి పోరాటం కొనసాగిస్తుందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు.సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుందని,ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని,ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్య విలువలను కాలరాసిందని మండిపడ్డారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఢిల్లీలో నిరసన సభ జరిగి తీరుతుందని,ప్రజా ఉద్యమాలను అణచివేయడం ఎవరి తరం కాదన్నారు.కాంగ్రెస్ శ్రేణులు బెదరకుండా ఢిల్లీకి వెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీచ్య నాయక్,గురిగల్ల లక్ష్మయ్య,బాలరాజు,చందోజి,వెంకటేష్,అశోక్,ఇమ్రాన్ బాబా,సత్యం యాదవ్,మల్లయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో జనసురక్ష కార్యక్రమంపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రభుత్వ బీమా, పింఛను పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బ్యాంక్ మేనేజర్ దివ్య

షాబాద్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం, అటల్ పింఛను పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌గూడ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ దివ్య సూచించారు.

శుక్రవారం షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో జనసురక్ష ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ దివ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాల్లో నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన శిబిరాల ద్వారా కేంద్ర ప్రభుత్వ బీమా, పింఛను పథకాలతో పాటు బ్యాంకింగ్ సేవలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అంతర్జాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మకూడదని, అనుమానాస్పద అంతర్జాల లింకులను తెరవకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ సర్పంచ్ యాదిరెడ్డి, ఉపసర్పంచ్ యాదమ్మ, గ్రామ కార్యదర్శి చిన్న, ఏడుగురు వార్డు సభ్యులు, సీసీ జంగయ్య, గ్రామ సంఘాల సహాయకులు, గ్రామస్థులు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు. షాబాద్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం తరఫున బి. నవనీత, తబస్సుమ్, పి. స్వప్న కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.

సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి చొరవతో పిగ్లీపూర్‌కు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

గ్రామానికి ప్రత్యేకంగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..

రైతులకు, గ్రామస్తులకు విద్యుత్ సమస్యలు తీరేలా చర్యలు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): గ్రామ ప్రజల విద్యుత్ కష్టాలను గుర్తించిన పిగ్లీపూర్ గ్రామ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. ఆయన కృషి ఫలితంగా గ్రామానికి నూతనంగా 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పిగ్లీపూర్ గ్రామంలో ఇప్పటివరకు గ్రామ అవసరాలతో పాటు వ్యవసాయ బావులకు ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో తరచూ విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, గ్రామానికి ప్రత్యేకంగా మరో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించడంలో చొరవ తీసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా సరఫరా అయ్యే విద్యుత్‌ను వ్యవసాయ బావులకు కేటాయించామని, తాజాగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామంలోని గృహ విద్యుత్ అవసరాలకు ప్రత్యేకంగా వినియోగించనున్నట్లు తెలిపారు. దీంతో రైతులకు, గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి చూపిన చొరవపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం నరసింహ యాదవ్, వార్డు సభ్యులు జక్కుల శివకుమార్, జక్కుల ఝాన్సీ, ఆంజనేయులు, వర్ధన్ లావణ్య, హనుమంతు, జక్కుల పరమేష్, పంది మురళీకృష్ణ, కొండ రమేష్, కొలను హరిణి, మహేందర్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో నారాయణ వనస్థలిపురం పాఠశాలకు సర్వసామూహిక విజేతల పురస్కారం

వివిధ క్రీడల్లో ప్రథమ బహుమతులు సాధించి విద్యార్థుల ప్రతిభాపాటవాలు

అబ్దుల్లాపూర్ మెట్టు / అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) నారాయణ విద్యాసంస్థల దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ క్రీడా పోటీల్లో వనస్థలిపురంలోని నారాయణ సాంకేతిక, ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సర్వసామూహిక విజేతల పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించి తమ సత్తా చాటారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనతతో పాఠశాలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా ప్రాంతీయ సహాయ ప్రధాన అధికారి హేమాంబర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి నారాయణ విద్యాసంస్థలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో సర్వసామూహిక విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణమని, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, శిక్షకులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుముదవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో కనబరిచిన ప్రతిభ, సాధించిన విజయాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయని అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలు సాధించగలరని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు విద్యా, క్రీడా రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సహాయ ప్రధాన అధికారి హేమాంబర్, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి రవి ప్రసాద్,పరిశోధన, అభివృద్ధి విభాగాధిపతి శివరంజని, మహేశ్వరి, విద్యార్థుల ప్రతిభా వికాస సమన్వయకర్త గాయత్రి, ప్రాంతీయ సమన్వయకర్త నరేష్, విద్యా విభాగ సంచాలకుడు రామలింగం, శ్రీదేవి, ఉప ప్రధానోపాధ్యాయురాలు సుమ, పరిపాలన అధికారి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సర్వసామూహిక విజేతల పురస్కారం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల క్రీడా ప్రతిభకు, ఉపాధ్యాయుల అంకితభావానికి, పాఠశాల యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహానికి ఈ విజయం నిదర్శనంగా నిలిచింది.

తొట్టెల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పట్నం మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,

షాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) షాబాద్ మండలంలోని సంకెపల్లిగూడ మాజీ ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి కుమారుడి తొట్టెల వేడుక శుక్రవారం గ్రామ సమీపంలోని ఓ రిసార్ట్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్ పలువురు రాజకీయ నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి కదిలిన తలకొండపల్లి కాంగ్రెస్ శ్రేణులు

తలకొండపల్లి,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల హక్కుల కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణకై ఢిల్లీలో చేపట్టిన పోరాటానికి మద్దతుగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి తరలివెళ్లారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,మాజీ ఎంపీటీసీ రాములు,మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీగా ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ మాట్లాడుతూ..దేశంలో రైతులు,యువత,అణగారిన వర్గాల గొంతుకగా మారి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాహుల్ గాంధీ రాజీలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న ఈ ప్రజాపోరాటానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఢిల్లీ వేదికగా సాగే ఈ పోరాటాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

సాయి కిరణ్ గౌడ్ -- సింధుజ నిశ్చితార్థ వేడుకల్లో బీజేపీ నాయకులు

వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఏనుగుల తిరుపతి తదితర ప్రముఖులు



బోయిన్ పల్లి, అక్టోబర్ 30.(ప్రజా జ్యోతి): తూంకుంటలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి కళ్యాణ మండపంలో ఓల్డ్ బోయినపల్లి డివిజన్ వాస్తవ్యులు డాక్టర్ పొన్నం నారాయణ గౌడ్, లీలాదేవి దంపతుల కుమారుడు సాయి కిరణ్ గౌడ్, సింధుజల వివాహ నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ శుభకార్యానికి పలువురు ప్రముఖులు హాజరై కాబోయే వధూవరులు సాయి కిరణ్ గౌడ్, సింధుజలకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, రమేష్, హర్జిత్ సింగ్ తదితరులు పాల్గొని నూతన జంటకు అభినందనలు తెలిపారు.

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యానికి రక్ష..ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి/ఆమనగల్లు,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో..దేశ్ బచావో' ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' సభను విజయవంతం చేయాలని కోరారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్,డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా హక్కు కోల్పోకుండా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని,ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఓటు హక్కు పరిరక్షణపై జాతీయ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న చలో ఢిల్లీ సభకు కాంగ్రెస్ శ్రేణులతో పాటు ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో ఓటరు నమోదు కేంద్రాల ఇన్ చార్జులు ఎంగలి ప్రసాద్,నాగిళ్ల వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం,కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ ప్రశాంతి రవికుమార్,మాజీ ఎంపీపీ అనిత విజయ్,ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్,ఎంపీ ఖలీల్,పూసల సత్యం,కొండల్ రెడ్డి,అబ్దుల్ అలీమ్,వస్పుల శ్రీకాంత్,ఎండీ ఫరీద్, ఫిరోజ్,శ్రీ నాయక్,మల్లేష్ నాయక్,గుడ్డేటి శివ,కుమార్ గౌడ్,నాజర్,రఫీ,పూసల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

- బ్లాక్ స్పాట్లను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలి
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా
- జిల్లాకలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రోడ్డు భద్రతా సమీక్ష సమావేశంలో జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, వాటికి గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి బ్లాక్ స్పాట్ల వద్ద తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై గుంతలను మరమ్మతు చేయడంతో పాటు సూచిక బోర్డులు, వీధి దీపాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ఉపయోగించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా : అనంతరం మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణపై సమీక్షించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు స్థితిలో వాహనాలు నడపకూడదన్నారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణ చర్యలపై పోలీస్ శాఖ రూపొందించిన వీడియోను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూర్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, పీఆర్ ఈఈ ఉమేష్ కుమార్, డీపీవో జయసుధ, వైద్య అధికారి చంద్రశేఖర్, డీఎస్పీలు, సీఐలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌడాపూర్‌లో ఘనంగా టీయూడబ్ల్యూజే-143 యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవం..

ముఖ్య అతిథిగా పాల్గొన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్ర..

చౌడాపూర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజ-143) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్, యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్ర రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, జనరల్ సెక్రటరీ యశ్వంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్రతో పాటు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, నర్సింహులును శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులను సైతం శాలువాలతో సత్కరించారు. అనంతరం కండ్లపల్లి రవీంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణే యూనియన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాల అమలు, ఇతర హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు యూనియన్ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ సమస్యలను చర్చించుకోవడానికి, పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యతే యూనియన్‌కు బలమని, ప్రతి జర్నలిస్టుకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి, చెడులను ప్రజలకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అన్నారు. జర్నలిస్టులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, అశోక్, రాజు, రాందాస్, చౌడాపూర్ సర్పంచ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో, ఎంఈఓ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అదేవిధంగా పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ సీమ ఆనంద్, కుల్కచర్ల మండల అధ్యక్షుడు నర్సింహులు, దోమ మండల అధ్యక్షుడు రాము, జర్నలిస్టులు సురేష్, రఘు, చారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెత్త సమస్య పరిష్కరించలేని చేతకాని పాలన

మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మహా పాదయాత్రలో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి

శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): జవహర్ నగర్ డంప్ యార్డ్ తరలించాలని కోరుతూ ఎంపీ ఈటెల చేపట్టి మహా పాదయాత్రలో భాగంగా శుక్రవారం నాల్గొ రోజు దమ్మాయిగూడలో పాల్గొని సంఘీభావం తెలిపిన కీర్తిరెడ్డి ఎంపీ ఈటెల ని శాలువాతో సన్మానించిన పాదయాత్రలో పాల్గొన్న కీర్తిరెడ్డి. తనకు మద్దతు పాదయాత్రలో కీర్తి పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీ ఈటెల ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులకు అల్పాహారం పంపిణీ చేసిన సర్పంచ్ బోయిని వెంకటయ్య

దౌల్తాబాద్ అక్టోబర్,30 (ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలం లోని ఇముడపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులకు అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బోయిని వెంకటయ్య మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలలో పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు, చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు,చిన్నారులతో కొంత సమయం గడిపి వారికి అల్పాహారం పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు,బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్,పంచాయతీ సెక్రెటరీ స్వాతి, అంగన్‌వాడీ సిబ్బంది సుశీల,విజయ లక్ష్మి,సాయిలు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.

దౌల్తాబాద్ అక్టోబర్, 30(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలంలోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో కొడవటి వెంకప్ప కుమారుని వివాహంలో పాల్గొని నూతన దంపతులను ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆశీర్వదించారు,ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,నరోత్తం రెడ్డి,మాజీ జడ్పీటీసీ పకిరప్ప,మాజీ సర్పంచ్ శిరీషరమేష్, ఆశప్ప, కొడువటి శంకర్,మహిపాల్,భీమ్ రెడ్డి,అంజిలప్ప,తదితరులు పాల్గొన్నారు,

నూతన దంపతులనూ ఆశీర్వదించిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎనుముల తిరుపతి రెడ్డి.

దౌల్తాబాద్ అక్టోబర్, 30(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలం లోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో రుద్రారం గ్రామ సర్పంచ్ ఎల్లప్ప కుమార్తె వివాహ వేడుకల్లో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి శఎనుముల తిరుపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ , ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్ , కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి , దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూల పంట.. కన్నీటి చింత!

రూ.6 లక్షల అప్పు.. రైతుకు కన్నీళ్లే మిగులు
గిట్టుబాటు ధర లేక కుదేలైన చామంతి సాగు
కూలీలు, రవాణా ఖర్చులూ చేతి నుంచే చెల్లిస్తున్న రైతు

చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): పూల తోటలో పూలు విరబూశాయి.. కానీ రైతు ఇంట మాత్రం సంతోషం కనిపించడం లేదు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన చామంతి పంట చేతికొచ్చినా గిట్టుబాటు ధర లేక రైతు కన్నీరు పెడుతున్నాడు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే.. మార్కెట్‌లో ధర లేకపోవడంతో కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా చేతి నుంచే చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. పంటపై పెట్టుకున్న ఆశలు ఆవిరై.. అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతు ఆందోళన చెందుతున్నాడు.
చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన రైతు కొండకల రాజు తనకున్న మూడు ఎకరాల్లో చామంతి సాగు చేపట్టారు. ఒక్కో మొక్కకు రూ.2 చొప్పున నారు కొనుగోలుకు రూ.15 వేలు వెచ్చించారు. డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి దున్నకం, కలుపు తీత, కూలీల ఖర్చులు కలిపి ఇప్పటివరకు సుమారు రూ.6 లక్షలు పెట్టుబడి పెట్టారు. పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ శ్రమించారు. దిగుబడి బాగానే వచ్చినా మార్కెట్‌లో చామంతి ధరలు పడిపోవడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

కూలీ డబ్బులూ అప్పులే!

పంట చేతికొచ్చిందన్న ఆనందం రైతుకు మిగలలేదు. మార్కెట్‌లో పూలకు కనీస ధర కూడా పలకకపోవడంతో కోత కూలీలకు ఇచ్చే డబ్బులు, రవాణా ఖర్చులు భారంగా మారాయి. పూలు కోసి మార్కెట్‌కు తీసుకెళ్లినా ఆశించిన ఆదాయం రాకపోవడంతో సొంత జేబు నుంచే ఖర్చులు భరించాల్సి వస్తోంది. పంట పండించినా లాభం లేకపోగా.. అదనంగా డబ్బులు వెచ్చించాల్సి వస్తుండటంతో రైతు పరిస్థితి దయనీయంగా మారింది.

అప్పులు తీర్చేదెలా?

రైతు కొండకల రాజు తన ఆవేదనను వ్యక్తం చేస్తూ.. "మొక్కలు నాటినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకున్నా. సుమారు రూ.6 లక్షల వరకు అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. తీరా పంట చేతికొచ్చాక పూలు కోసి మార్కెట్‌కు తీసుకెళ్తే కనీస ధర కూడా పలకడం లేదు. పూలు కోసిన కూలీల డబ్బులు, రవాణా కిరాయిలు కూడా నా జేబు నుంచే చెల్లించాల్సి వస్తోంది. పెట్టిన పెట్టుబడి, చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు" అంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

ఆదుకునే వారేరి?

రేయింబవళ్లు శ్రమించి పంట పండించినా గిట్టుబాటు ధర లేక చామంతి రైతులు నష్టాల పాలవుతున్నారు. పూల సాగుపై ఆధారపడిన రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

ఖబడ్దార్.. దళిత నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు!

బాసర ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.
దళిత అధికారులను కావాలనే బద్నాం చేస్తున్నారని ఆగ్రహం
తెలంగాణ మాదిగ జేఏసీ.
రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రబెల్లి కృష్ణ మాదిగ హెచ్చరిక.

బోడుప్పల్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): దళిత సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాధికారులను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రబెల్లి కృష్ణ మాదిగ హెచ్చరించారు. బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్‌పై కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎర్రబెల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. సుదీర్ఘ విద్యా, పరిపాలనా అనుభవం కలిగిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ బాసర ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిధుల సమీకరణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కొందరు తమ వ్యక్తిగత ప్రచారం కోసం లక్ష్యంగా చేసుకుని పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీసీపై చేస్తున్న ఆరోపణల వెనుక కుట్రలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.
అదేవిధంగా విశ్వ విద్యాలయంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మురళీ దర్శన్‌ను సైతం కొందరు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని జీర్ణించుకోలేకనే ఇటువంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. దళితుల ఎదుగుదలను అడ్డుకుంటే ఊరుకునేది లేదు,దళితులు ఉన్నత విద్యారంగంలో కీలక పదవులు చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తుంటే వారిని ప్రోత్సహించాల్సింది పోయి, నిరాధార ఆరోపణలతో అప్రతిష్ఠపాలు చేయడం దురదృష్టకరమని ఎర్రబెల్లి కృష్ణ మాదిగ అన్నారు. ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్‌లపై జరుగుతున్నట్లు చెబుతున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా దళిత అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలంగాణ మాదిగ జేఏసీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి కృష్ణ మాదిగతో పాటు బైరపాక సిద్ధేశ్వర్ మాదిగ, గంగారం అంజయ్య మాదిగ, గ్రేటర్ హైదరాబాద్ బహుజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు మారపాక సతీష్ కుమార్, చిప్పలపల్లి మల్లేష్, మైనార్టీ సెల్ మల్కాజిగిరి మున్సిపల్ అధ్యక్షుడు జాబేర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ పరిహారం అందించడమే ప్రధాన బాధ్యత

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
రైతులకు మొదటి విడతగా పరిహారం చెక్కుల పంపిణీ
22 మంది రైతులకు రూ. 8 కోట్లకు పైగా పరిహారం
మిగిలిన రైతులందరికీ తదుపరి విడతలో పరిహారం
ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం
పరిహారం పొందే వరకు రైతుల పక్షాన అండగా ఉంటాం



యాచారం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): భూములు కోల్పోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన రైతులందరికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. మొండిగౌరెల్లిలో భూములు కోల్పోయిన రైతులకు మొదటి విడతగా 22 మంది రైతులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.. సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డితో కలసి పరిహారం చెక్కులను అందజేశారు. సర్వే నెంబర్లు 127, 19, 68 భూములకు రూ.8 కోట్లకు పైగా పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని చెప్పారు. ప్రతి రైతుకు పరిహారమందేలా చూడడమే ప్రధాన బాధ్యత అని చెప్పారు. రైతులు తాము భూములు కోల్పోయి బాధలో ఉన్నారని పరిస్థితిని అర్థం చేసుకుంటున్నామన్నారు. మిగిలిన మరికొంతమంది రైతులు పరిహారం విషయంలో దిగులు పడవద్దని మిగిలిన వారందరికీ తదుపరి విడతలో అధికారుల ద్వారా పరిహారం అందించేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని ఇందుకోసం అధికారులు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులంతా పరిహారం పొందే వరకు తాను ఎప్పుడు రైతుల పక్షాన ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ అయ్యప్ప, సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ బండమీది కృష్ణ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోటె శ్రీశైలం, నాయకులు జయప్రకాష్, సిఐ నందీశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

గ్రామాల వారీగా పట్టభద్రుల ఓటరు నమోదుపై సమీక్ష

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి
డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ధారూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పురోగతిపై ఆయన సమీక్షించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గుర్తించిన పట్టభద్రుల సంఖ్య, ఇప్పటివరకు ఓటర్లుగా నమోదైన వారి వివరాలు, ఇంకా నమోదు కావాల్సిన వారి సంఖ్యపై గ్రామాల వారీగా ఆరా తీశారు. ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి

పందిరి కూరగాయల సాగుతో అధిక ఆదాయం పొందాలి
జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్,ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. పందిరి కూరగాయల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందేలా ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించి, మండలంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం, ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగంతో పండించే కూరగాయలు, ఇతర ఆరుతడి పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులు ప్రభుత్వ ప్రోత్సాహంతో పందిరి కూరగాయల సాగు చేపట్టాలని తెలిపారు. వి బి – జి రామ్ జి పథకం అనుసంధానంతో పందిరి నిర్మాణం చేపట్టి, బోరు నీటి వసతి ఉన్న రైతులు ఈ పథకం కింద లభించే 100 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జీడిమెట్లలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 100 శాతం రాయితీపై అందిస్తున్న కూరగాయల నారు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కుల్కచర్ల మండలానికి చెందిన రైతు శ్రీనివాస్‌కు రెండు ఎకరాలకు సరిపడా కూరగాయల నారును కలెక్టర్ స్వయంగా అందజేశారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఉద్యాన పంటల సాగును విస్తరించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఏ. సత్తార్, స్థానిక ఉద్యాన శాఖ అధికారులు, హెచ్‌ఈఓ, ఆయిల్‌పామ్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి.....
భార్య ఫిర్యాదుతో పోలీసుల విచారణ....

దోమ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన రాకొండ వెంకటయ్య అలియాస్ నర్సయ్య (42) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాకొండ వెంకటయ్య అనే వ్యక్తి శుక్రవారం మధ్యాహ్నం 12:20 గంటల ప్రాంతంలో బైక్ మీద దోమ నుండి తిమ్మాయిపల్లి గ్రామం వైపు వెళుతుండగా ఎస్ జి గార్డెన్ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడడంతో వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే భర్త మృతిపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది. పోలీసుల విచారణ అనంతరం ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. 42 ఏళ్ల వయస్సులోనే వెంకటయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి......

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

పట్టభద్రుల ఓటరు నమోదులో షాద్ నగర్ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

కొత్తూరు అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో షాద్ నగర్ నియోజకవర్గం ఓటరు నమోదు ప్రక్రియలో ముందంజలో నిలవాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల పరిధిలోనే అత్యధిక పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించి షాద్ నగర్ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.నవంబర్ 5వ తేదీలోగా అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని ఆయన అన్నారు.ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారితో పాటు కొత్తగా డిగ్రీ పూర్తి చేసుకున్న పట్టభద్రులను గుర్తించి ప్రత్యేకంగా ఓటరు నమోదుపై దృష్టి సారించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

నియోజకవర్గంలోని మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,వైస్ చైర్మన్లు,డైరెక్టర్లు, సహకార సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు,సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కమిటీ సభ్యులు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, కిసాన్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాలు, ఐఎన్‌టీయూసీతో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుకు సహకరించాలని ఆయన సూచించారు.

ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలి

నవంబర్ 5వ తేదీలోగా షాద్ నగర్ నియోజకవర్గం నుంచి అత్యధిక పట్టభద్రుల ఓట్లు నమోదయ్యేలా ప్రతి నాయకుడు,

కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ..!

108 మంది విద్యార్థులతో చీకటి దందా

ముగ్గురికి గంజాయి పాజిటివ్

ఇన్‌స్టాగ్రామ్‌లో ఆహ్వానం.. రూ.2 వేల వరకు ఎంట్రీ ఫీజు

ఎస్ఓటీ, స్థానిక పోలీసుల మెరుపు దాడి

చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): ఫామ్‌హౌస్ వేదికగా రహస్యంగా నిర్వహిస్తున్న రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ పార్టీలో ఏకంగా 108 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గుర్తించారు. డ్రగ్స్ పరీక్షల్లో పార్టీ నిర్వాహకుడు మన్నన్‌తో పాటు మరో ఇద్దరు విద్యార్థులకు గంజాయి పాజిటివ్‌గా రావడం కలకలం రేపింది. ఎస్ఓటీ, చేవెళ్ల పోలీసులు సంయుక్తంగా చేపట్టిన దాడితో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. చేవెళ్ల సీఐ కట్టా నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..

ఇన్‌స్టాలో ఆహ్వానం.. చివర్లో లొకేషన్!

చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కమ్మెట గ్రామంలోని ఎల్జీ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా పార్టీ ఏర్పాటు చేశారు. ప్రధాన నిర్వాహకుడు మన్నన్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా అక్టోబర్ 30న పార్టీ ఉందంటూ స్నేహితులు, పరిచయస్తులకు సమాచారం ఇచ్చాడు. పార్టీలో పాల్గొనే వారి నుంచి రూ.1,000 నుంచి రూ.2,000 వరకు ఎంట్రీ ఫీజు వసూలు చేశాడు. ఫామ్‌హౌస్ ఎక్కడ ఉందో ముందుగా చెప్పకుండా.. డబ్బులు చెల్లించిన వారికి చివరి నిమిషంలో లొకేషన్ పంపించి అక్కడికి రప్పించాడు.

ఐక్ఫాయ్‌పై విద్యార్థులే ఎక్కువ!

హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 108 మంది విద్యార్థులు ఈ పార్టీకి హాజరయ్యారు. వీరిలో ఐక్ఫాయ్‌పై కాలేజీ విద్యార్థులే అధికంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రధాన నిర్వాహకుడు మన్నన్ గతంలో అదే కాలేజీలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించడంతో విద్యార్థులతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయాలనే ఆసరాగా చేసుకుని వారిని పార్టీకి ఆహ్వానించినట్లు పోలీసుల వివరాల ద్వారా తెలుస్తోంది.

ముగ్గురికి గంజాయి పాజిటివ్

ఫామ్‌హౌస్‌లో పార్టీ జరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్ఓటీ, చేవెళ్ల పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి చేశారు. అక్కడ ఉన్నవారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ప్రధాన నిర్వాహకుడు మన్నన్‌తో పాటు మరో ఇద్దరు విద్యార్థులకు గంజాయి పాజిటివ్‌గా వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కట్టా నరేందర్‌రెడ్డి వెల్లడించారు.

"లోక తంత్ర బచావో అరాచకత హటావో"

కాంగ్రెస్ వైఫల్యాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

అమిత్ షా నిరసన పాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపు

ఉప్పల్,అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి): నవంబర్ 2వ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకత్వాన్ని అంతం చేద్దాం" (లోకతంత్ర బచావో -- అరాచకత హటావో) నిరసన పాదయాత్రను విజయవంతం చేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్న నేపథ్యంలో, పాదయాత్ర విజయవంతానికి రామంతాపూర్ డివిజన్‌లో బీజేపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు క్షేత్రస్థాయిలో అమలుకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో చోటుచేసుకుంటున్న అరాచక ధోరణులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగుల సమస్యలు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ప్రజల ముందుంచి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ చేస్తున్న పోరాటాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో, రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నవంబర్ 2న జరిగే నిరసన పాదయాత్రకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. అమిత్ షా పాల్గొననున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాదయాత్ర విజయవంతానికి రామంతాపూర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలను చైతన్యపరిచేలా కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంతో స్థానిక బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

విద్యుత్ అక్రమ కనెక్షన్లు తీసివేసి విద్యుత్ను ఆదా చేయండి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్.

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ అక్టోబర్ గాజులరామారంలోని ప్రభుత్వ భూములలో వెలిసిన అనేక అక్రమ బస్తీలలో ఉన్నటువంటి గృహాలకు ఎటువంటి విద్యుత్ కనెక్షన్ లేకుండా కేవలం వైర్ల ద్వారా విద్యుత్ పొందుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అలాంటి కనెక్షన్లను గుర్తించి తొలగించి విద్యుత్ హోదా చేయాల్సిందిగా నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాజులరామారం సబ్ ఇంజనీర్ సునైనా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూములు కబ్జాదారులు కబ్జాలు చేసి అనేక వందల ఇండ్లను నిర్మించి కొన్నింటికి ఎలాంటి విద్యుత్ మీటర్లు లేకుండా నీటికి విద్యుత్తును పొందుతున్నారని ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో నీరు లేకపోవడం వల్ల విద్యుత్తు తగినంతగా ఉత్పత్తి లేకపోవడం వల్ల విద్యుత్తును కూడా ఆదా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్న సందర్భంలో ఇక్కడి విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది విద్యుత్ చౌర్యాన్ని అడ్డుకొని విద్యుత్తును ఆదా చేయాల్సిన బాధ్యత ఉందని కావున భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు కోశాధికారి సదానంద యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ సిపిఐ నాయకులు నర్సింహులు శ్రీనివాస్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు

కలగాలి -- కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) చింతల్ డివిజన్ పరిధిలోని సంజీవయ్య నగర్ లో నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో చింతల్ - కుత్బుల్లాపూర్ ఆర్య వైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా యాగంలో పాల్గొని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, నీటి ఎద్దడి లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు అనంతరం కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విజయ్ గుప్తా, ప్రభు రాజు గుప్త, శ్రీనివాస్ గుప్తా,కృష్ణ ,రాజు,ఆంజనేయులు గుప్త తదితరుల తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలి

5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు కార్యక్రమం

బోయిన్ పల్లి, అక్టోబర్ 30.(ప్రజా జ్యోతి): హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ నాయకులు రావుల సతీష్ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభద్రులకు ఆన్‌లైన్ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంతోష్, రాజశేఖర్, ఖన్నా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్

బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ సూరజ్ నగర్ కాలనీలో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు.కాలనీలో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి, ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. బోడుప్పల్ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనుల అమలుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డివిజన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కల్యాణ్, మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, కాలనీ అధ్యక్షుడు రవిచందర్, పడతం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మాటల్లోకాదు చేతల్లో అభివృద్ధి చూపిస్తూ.. గ్రామాల రూప రేఖలు మారుస్తున్న

ఎమ్మెల్యే బిఎంఆర్

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా..

ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చూపిస్తూ గ్రామాల రూపురేఖలు మారుస్తున్నానని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి పలాలు అందించడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో శుక్ర వారం పలు గ్రామాలలో ఒక కోటి 70 లక్షలతో అభివృద్ధి పనులు చేయడం జరిగింది

బషీరాబాద్ మండలం రెడ్డిఘనపూర్, మంతటీ నవల్గా గ్రామాలలో ఒక్క కోటి 70 లక్షలతో లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలు.. రెడ్డి గణపురంలో రూ.10 లక్షలతో ఎస్సీ వాడలో సైడ్ డ్రైన్ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

రూ.6 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం.

రూ.10 లక్షలతో మహిళ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన. రూ.13.60 లక్షలతో ఎంపీపీ ఎస్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన.రూ.9 లక్షలతో రైతులకు మట్టి (ఫార్మేషన్) రోడ్డుకు శంకుస్థాపన.రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కుర్వ విజయలక్ష్మీ రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహరన్న. అనంతరం 444 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్. మంటిటి గ్రామంలో 10 లక్షలతో ఎత్తి వాడలో సైడ్ డ్రైన్ సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు 10 లక్షల తో మహిళా సంఘ భవనం నిర్మాణం పదిలక్షల నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవనం 546 స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. నవల్గా గ్రామంలో 10 లక్షలతో ఎస్సీ వాడలో సైడ్ రన్స్ సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన 15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ ప్రారంభం 10 లక్షలతో మహిళా సంఘ భవనం నిర్మాణం రెండు లక్షలతో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ 6 లక్షలతో రైతులకు మట్టి పరిమిషన్ రోడ్ 10 లక్షల తో సైడ్ రన్స్ నిర్మాణానికి నాలుగు లక్షలతో జడ్పీహెచ్ఎస్ కంప్యూటర్లను సమకూర్చడం గ్రామంలో 591 స్మార్ట్ రేషన్ కార్డ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి ఘనపూర్ సర్పంచ్ బసంతి మంతటి సర్పంచ్ గిరిజమ్మ నవల్గా సర్పంచ్ వెంకటమ్మ బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ సర్పంచ్ శాంతి గోపాల్ సర్పంచ్ హరిత రాఘవేందర్ తహసిల్దార్ షాహిద్ వేగం ఎంపీడీవో సంపత్ కుమార్ ఎంఈఓ దూసరాములు ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ వర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ గణపురం మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ఆర్ ఐ నాగార్జున రెడ్డి పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్య, రామునాయక్ హనుమంత రెడ్డి మహేందర్ రెడ్డి సురేష్ నరేందర్ రాజు సాయిలు గౌడ్ సిద్ధార్థ వెంకటయ్య సంజీవ రామకృష్ణ గౌడ్ రవి ఎస్ఐ విఠల్ పోలీస్ సిబ్బంది నర్సింలు నరసమ్మ ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సర్పంచుల గళం.. గైర్హాజరుపై ఎంపీడీఓ ఫైర్!

కరెంటు, తాగునీటి సమస్యలపై వాడివేడిగా చర్చ..

ఎల్‌నినో నేపథ్యంలో పొదుపు పాటించాలని మహేందర్ రెడ్డి సూచన

మోమిన్ పేట్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి మోమిన్ పేట్ మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్, తాగునీటి సమస్యలపై సర్పంచులు గళమెత్తారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు సమావేశానికి హాజరుకాని సభ్యుల తీరుపై ఎంపీడీఓ సృజన సాహిత్య తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిన కీలక సమావేశాలకు సభ్యులు గైర్హాజరు కావడం పట్ల సీరియస్ అయ్యారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సమావేశాలకు హాజరై తమ పరిధిలోని సమస్యలను ప్రస్తావించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సదానందం, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ యాదవ్, తహసీల్దార్ మునిరొద్దీన్, ఎంపీఓ సంజయ్ కుమార్, రాజమల్లయ్య, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం



ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీ లో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. "అఖిలేశ్ బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు" అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. "నేను (సమాజ్‌వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం" అని పేర్కొన్నారు.

ఓటు చోరీపై ఏమన్నారంటే?

మరోవైపు విపక్షాలు చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై కూడా అమిత్ షా మండిపడ్డారు. వారిని మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అంపైర్?ను నిందించే జట్టుతో పోల్చారు. "మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, వాళ్లు అంపైర్‌ను నిందిస్తున్నారు. ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తున్నారు. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉంది. ఈ రోజే వచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనివ్వండి. మేము ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగాఉన్నాం. పార్లమెంట్‌లో చర్చ జరగనివ్వండి" అని అన్నారు.

కాగా, ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని డాక్టర్ రామ్? మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభించారు. తమ పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్? మౌర్య, బ్రజేశ్ పాఠక్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిపై చర్చ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయాలని పలు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కూడా యూసీసీ అమలు గురించి మాట్లాడడం గమనార్హం. ఇటీవల అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దేశవ్యాప్తంగా యూసీసీ అమలు చేయాలని పిలుపునిచ్చారు. యూసీసీ లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతున్న వారిలో ముస్లిం మహిళలు ఉన్నారని ఆయన అన్నారు. బహుభార్యత్వం లాంటి సమస్యలను పరిష్కరించడానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసోంలో ఇప్పటికే యూసీసీని నోటిఫై చేశామని ఆయన గుర్తు చేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ కూడా యూసీసీ ప్రస్తుతం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. చట్టంలో ఏకరూపత తీసుకురావడానికి కేంద్ర పౌరస్మృతి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇటీవల మాట్లాడుతూ, ఉత్తరాఖండ్, గుజరాత్‌ల తరహాలో తమ ప్రభుత్వం 6నెలల్లోగా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు ప్రవేశపెట్టి, రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు బంగాల్? కోసం ఏకరూప పౌరస్మృతి ముసాయిదాను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? రంజనా ప్రకాశ్ దేశాయ్? నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. బంగాల్ సర్కార్? ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, యూసీసీ ద్వారా వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతకు సంబంధించిన విషయాల్లో అన్ని వర్గాల వారికి సమానంగా పౌరచట్టాలను వర్తింపజేస్తారు.

కేశ్వాపూర్ అసైండ్ భూముల్లో మట్టి తవ్వకాలు

కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టిన మైనింగ్, రెవిన్యూ అధికారులు

శామీర్ పేట్, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి) అసైండ్ భూమిలో ఏలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు చేపడుతామని మైనింగ్ ఏడి సైదులు, మూడుచింతలపల్లి మండల తహాశీల్దార్ మహ్మద్ గులాం ఇద్రిస్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్, యాకత్పుర గ్రామాల్లోని ప్రభుత్వ భూమిలో మట్టిని తవ్విన స్థలాన్ని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడానికి పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్ ఏడి సైదులు, తహాశీల్దార్ మహ్మద్ గులాం ఇద్రిస్ లు మాట్లాడుతూ కేశ్వాపూర్ యాకత్ పూర్ సర్వే నెంబర్ 72, 74 లలో కొందరు వ్యక్తులు అక్రమంగా పెద్ద ఎత్తున మట్టిని తరలించినట్లు గుర్తించామని చెప్పారు. స్థానిక కౌన్సిలర్ మెరుపాటి గోవర్దన్ రెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో ఇచ్చిన పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కేశ్వాపూర్ గ్రామాన్ని సందర్శించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకునేందుకు శామీర్పేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండ నర్సింహారెడ్డికి రాత పూర్వకంగా పిర్యాదు చేశామని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు చేపడుతామని తహాశీల్దార్ మహ్మద్ గులాం ఇద్రిస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సరస్వతి, సాయికృష్ణ స్థానిక కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి , జిపిఓ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం వివాదంలో దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

దోమ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) : భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది.ఈ ఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో శుక్రవారం నాడు చోటు చేసుకుంది. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అన్వర్‌కు ఉన్న వ్యవసాయ భూమిలో.. గతంలో తన ఇంటి ముందు ఉన్న కొంత స్థలాన్ని నరేష్ అనే వ్యక్తికి ఇచ్చాడు. ఇచ్చిన స్థలానికి మించి అదనంగా మరికొంత స్థలాన్ని నరేష్ ఆక్రమించాడంటూ ఇరువర్గాల మధ్య కొద్దిరోజులుగా విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో ఇరువర్గాలు మరోసారి శుక్రవారం వాగ్వాదానికి దిగాయి.మాటామాటా పెరిగి పరిస్థితి విషమించడంతో కర్రలతో పరస్పరం విచక్షణారహితంగా దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో అన్వర్, నరేష్ ఇద్దరికీ తీవ్ర రక్తగాయాలయ్యాయి.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుంది.

మానవత్వం చాటుకున్న సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య..

బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

మోమిన్ పేట్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన పుర్ర బాలయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య పరామర్శించి అండగా నిలిచారు. కుటుంబ పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని గ్రామస్తులు సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య సేవలను అభినందించారు.

భూగర్భజలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంచాలి

ధారూర్, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): భూగర్భజలాల పరిరక్షణతో పాటు వాటి మట్టాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి హిరణ్మయి సూచించారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రంతో పాటు రుద్రారం, నాగసమందర్ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా వి.బి.జి. రాంజీ పథకం కింద ధారూర్ ఫారెస్ట్‌లో చేపట్టిన ట్రెంచ్ నిర్మాణ పనులతో పాటు రుద్రారం, నాగసమందర్ గ్రామాల్లో పాంఫండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించారు. రానున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో భూగర్భజలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. వీటి ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.

జోగిపేట చేనేత సహకార సంఘం పునరుద్ధరణకు కృషి

చేనేత రంగాన్ని ఆదుకోవడంతో పాటు చేనేత సహకార సంఘం బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని రాష్ట్ర జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ తెలిపారు. చేనేత సహకార సంఘం పరిధిలోని కార్మికుల స్థితిగతులు, బట్టల ఉత్పత్తి, సంఘం పనితీరును జోగిపేట చేనేత సహకార సంఘం చైర్మన్ పడిగే సత్యం, డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు.

అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నామని, సంఘం అభివృద్ధికి అవసరమైన చర్యలపై పాలకవర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సంఘం అభివృద్ధికి నిధుల మంజూరు అంశాన్ని కూడా పరిశీలించేందుకు ప్రయత్నిస్తామన్నారు. అలాగే కొంతమంది కార్మికులకు చేనేత బీమా రెన్యువల్ కాలేదని వచ్చిన ప్రశ్నకు స్పందిస్తూ, ఇటీవలే బాధ్యతలు స్వీకరించినందున సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జోగిపేట చేనేత సహకార సంఘాన్ని తిరిగి పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. జోగిపేట చేనేత సహకార సంఘం చైర్మన్ పడిగే సత్యం మాట్లాడుతూ చరిత్ర కలిగిన జోగిపేట చేనేత సహకార సంఘాన్ని తిరిగి పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని సంఘం అధ్యక్షుడు పడిగే సత్యం తెలిపారు. సంఘం బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉందని, ఒక్క మగ్గం మాత్రమే పనిచేసే పరిస్థితి ఉండేదని చెప్పారు. గోదాములో నూలు, ముడిసరుకు కూడా లేకపోవడంతో కార్మికులకు ఉపాధి కల్పించడం కష్టంగా మారిందన్నారు. వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో తమ కమిటీని ఏకగ్రీవంగా నియమించారని, సంఘాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బాధ్యతలు స్వీకరించామని పేర్కొన్నారు. ప్రారంభంలో మాజీ చైర్మన్ అభినవ్ రూ.లక్ష విరాళంగా ఇవ్వగా, తాను మరో రూ.50 వేల ఇచ్చి అత్యవసరంగా నూలు కొనుగోలు చేశామని వివరించారు. ప్రస్తుతం తువ్వాళ్లు, లుంగీలు తదితర వస్త్రాలను తయారు చేయిస్తూ కార్మికులకు నెలనెలా కూలి చెల్లిస్తున్నామని తెలిపారు.

గతంలో సంఘంలో 60 మంది వరకు కార్మికులు పనిచేసేవారని, క్రమంగా ఉపాధి లేకపోవడంతో వారి సంఖ్య తగ్గిపోయిందన్నారు. ప్రస్తుతం సుమారు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన చేనేత కార్మికులు తిరిగి రావాలని, పని తెలిసిన వారికి సంఘంలో ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పాత మగ్గాలపై పనిచేయడం వల్ల కార్మికులపై శారీరక ఒత్తిడి పెరుగుతోందని, ఆధునిక మగ్గాలు అందుబాటులోకి వస్తే ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు.

కొత్త మగ్గాలు, ప్రత్యేక షెడ్డు ఏర్పాటు కోసం సుమారు రూ.కోటి నుంచి రూ.రెండు కోట్ల వరకు నిధులు అవసరమని తెలిపారు. సుమారు 40 మంది నేత కార్మికులతోపాటు నూలు చుట్టడం, ఇతర అనుబంధ పనుల కోసం మరో 30 మంది కార్మికులకు ఉపాధి కల్పించవచ్చన్నారు. గత రెండు, మూడేళ్లుగా సంఘానికి నూలు కొనుగోలుపై సబ్సిడీ అందడం లేదని, దీనిపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంఘం ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉందని, నిధులు సమకూర్చడం, ఉత్పత్తి చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని వివరించారు.

సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారని, ఆయన ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జోగిపేటకే పరిమితం కాకుండా నియోజకవర్గంలోని గ్రామాల చేనేత కార్మికులకు కూడా ఉపాధి కల్పించాలన్నదే తమ లక్ష్యమని పడిగే సత్యం పేర్కొన్నారు.

శ్రీ మహంకాళి అమ్మవారి 26వ వార్షికోత్సవంలో పాల్గొన్న యువ నాయకుడు ముద్ద మల్లికార్జున్ యాదవ్

బోయిన్ పల్లి, అక్టోబర్ 30. (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయినపల్లిలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీ మహంకాళి అమ్మవారి 26వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి శోభాయాత్రలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పల్లకీ సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఎస్. శంకర్, కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, శివకుమార్, సంఘం కమిటీ పెద్దలు, సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి శోభాయాత్ర భక్తుల కోలాహలం మధ్య వైభవంగా సాగింది.

ఆధునిక సాగు పద్ధతుల అవలంబనే ఖేత్ బచావో

అభియాన్

ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ శాస్త్రవేత్తలు, అధికారులు

ఖేత్ బచావో అభియాన్ పై రైతులకు అవగాహన

యాచారం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతుల అవగాహనను బలోపేతం చేయడం, వనరుల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వర్షాధార ప్రాంతాలలో వాతావరణ మార్పులను తట్టుకోగల వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆధునిక సాగు పద్ధతులను పెంపొందించడమే 'ఖేత్ బచావో అభియాన్' ప్రధాన ఉద్దేశమని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పారు. ఐసీఏఆర్-సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ (ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ) ఆధ్వర్యంలో. శుక్రవారం చౌదర్పల్లిలో రైతు వేదిక వద్ద 'ఖేత్ బచావో అభియాన్' పై రైతులకు అవగాహన కల్పించారు. సుస్థిర వ్యవసాయం, నేల ఆరోగ్య నిర్వహణ, సమతుల్య ఎరువుల వాడకం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై దృష్టి సారించడంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పోషకాల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని నివారించడానికి, మట్టి పరీక్ష ఆధారిత సమతుల్య ఎరువుల వాడకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడడం, పంట ఉత్పాదకతను నిలబెట్టడానికి సేంద్రియ పోషక వనరులను, జీవ ఎరువులను అవలంబించాలని రైతులకు ప్రోత్సహించారు. పశువుల మేత తగినంత సరఫరాను నిర్ధారించడానికి పశుగ్రాసం పరిరక్షణ వ్యూహాలను చర్చించారు. పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రమణ, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రియా గురవ్, ఎం ఏ ఓ రవి నాథ్, ఏఈఓ గురు ప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోండి

నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఫారం-18 ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు

బీజేవైఎం నేత పట్లోళ్ల జయసింహారెడ్డి పిలుపు

చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని చేవెళ్ల మున్సిపాలిటీ బీజేవైఎం నాయకుడు పట్లోళ్ల జయసింహారెడ్డి కోరారు. రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6, 2026లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఇలా..

పట్టభద్రులు తెలంగాణ ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఆధార్ నంబర్, 100 కేబీ పరిమాణంలో ఫొటో, 200 కేబీ లోపు డిగ్రీ సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

మళ్లీ నమోదు తప్పనిసరి ఇప్పటికే పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని జయసింహారెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు.

చౌడాపూర్‌లో ఘనంగా టీయూడబ్ల్యూజే హెచ్-143 యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవం

జర్నలిస్టుల ఐక్యత,హక్కుల పరిరక్షణే యూనియన్ ప్రధాన లక్ష్యం జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్ర

చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 30 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్,యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్ర రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామారం రామస్వామి,ప్రధాన కార్యదర్శి యశ్వంత్,ఉపాధ్యక్షుడు ప్రజాజ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్ తదితరులు జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్రతో పాటు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్,నర్సింహులును శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులను కూడా శాలువాలతో సత్కరించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కండ్లపల్లి రవీంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత,సంక్షేమం,హక్కుల పరిరక్షణే యూనియన్ ప్రధాన లక్ష్యమని అన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ యూనియన్ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జర్నలిస్టులు తమ సమస్యలను చర్చించుకోవడానికి,పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.ప్రతి జర్నలిస్టుకు యూనియన్ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని,జర్నలిస్టులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్

రెడ్డి,మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బి శ్రీనివాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అశోక్ చౌడాపూర్ మండల స్థానిక సర్పంచ్ నవీన్ కుమార్,ఉపసర్పంచ్ రాజు,మాజీ జెడ్పీటిసి రాందాస్,మందిపాల్ స్థానిక సర్పంచ్ నాగరాజ్,చౌడాపూర్ సర్పంచ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీడీవో వెంకయ్య,ఎంఈఓ రామచంద్రయ్య, చౌడాపూర్ మండల టియుడబ్ల్యూజే యూనియన్ హెచ్ 143 అధ్యక్షులు కామారం రామస్వామి, ఉపాధ్యక్షులు ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి యశ్వంత్,పరిగి కాంసెన్సీ కార్యదర్శి కోస్గి కుమార్,మండల కార్యదర్శి పరిగి అశోక్,మండల ఆర్గనైజ్ కార్యదర్శి బి వెంకట్,మండల కార్యదర్శి కొత్త యాదయ్య,కోశాధికారి చందు,సలహాదారులు శేఖర్,కార్యవర్గ సభ్యులు బుచ్చయ్య,కొండయ్య, మొగలిగిద్ద గిరి కార్యవర్గ సభ్యులు నజీర్,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చౌడాపూర్ మండల వార్డు సభ్యులు అదేవిధంగా పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి సీమ ఆనంద్,కుల్కచర్ల

మండల అధ్యక్షుడు నర్సింహులు,దోమ మండల అధ్యక్షుడు రాము,జర్నలిస్టులు సురేష్,రఘు,చారి మరియు చౌడపూర్ మండల అధికారులు అనధికారులు రాజకీయ పార్టీలకు అతీతంగా యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘట్కేసర్‌లో లల్లు ముదిరాజ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో లల్లు ముదిరాజ్ కుమారుడి వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మంగళకరమైన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల, సాంకేతిక శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను కలసి పవిత్ర ఆశీస్సులు అందజేశారు. వారి భావి జీవితం ఆనందమయంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకలో రాష్ట్ర చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ప్రముఖనాయకులు అంబర్‌పేట్ శంకర్, మాజీ కార్పొరేటర్లు సామల హేమ, ఆగం పాండు ముదిరాజ్ తదితర ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించేందుకు తరలివచ్చిన బంధుమిత్రులతో వివాహ ప్రాంగణం కోలాహలంగా మారింది. ప్రముఖుల రాకతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది.